5 వరకు సర్టిఫికెట్ల పరిశీలన

అభ్యర్థులు ఒరిజినల్స్‌తో రావాలి : డీఈఓ విజయకుమారి

సాక్షి, సిటీబ్యూరో: మేడ్చల్–మల్కాజిగిరి జిల్లా డీఎస్సీ–2024 సర్టిఫికెట్ వెరిఫికేషన్ మల్కాజిగిరి జెడ్పీహెచ్ఎస్ (బాలురు) పాఠశాలలో ప్రారంభించినట్లు జిల్లా విద్యాశాఖ అధికారి ఐ.విజయకుమారి తెలిపారు. ఎస్‌జీటీ 1:3 అభ్యర్థులు 105కు గానూ 30 మంది అభ్యర్థులు బుధవారం హాజరైనట్లు పేర్కొన్నారు. స్కూల్ అసిస్టెంట్ 1:3 జాబితా సంబంధిత వెబ్ సైట్‌లో పొందు పరినట్లు తెలిపారు. ఎస్‌జీటీ, స్కూల్ అసిస్టెంట్‌ల సర్టిఫికెట్ వెరిఫికేషన్ ఈ నెల 5 వరకు కొనసాగుతుందన్నారు. డీఎస్సీలో 1:3లో ఉన్న అభ్యర్థులు వారి ఒరిజినల్ సర్టిఫికేట్లతోపాటు 2 సెట్ల జిరాక్స్ కాపీలపై గెజిటెడ్ ఆఫీసర్ సంతకంతో హాజరు కావాలని డీఈఓ విజయకుమారి తెలిపారు.

రక్తదానం

మేడ్చల్: మిలాద్ ఉన్ నబీ సందర్భంగా మేడ్చల్‌లో మైనారిటీ యువకులు రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. శిబిరంలో అధిక సంఖ్యలో యువకులు పాల్గొని రక్తదానం చేశారు. పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్ సమీపంలో మిలాద్ క్యాంపును ఏర్పాటు చేసి రక్తదానం చేశారు. కార్యక్రమంలో మైనారిటీ నాయకులు లాయక్ అలీ, రఫీక్, దరూల్ ఉలూమ్ అరేబియా ట్రస్ట్ సభ్యులు పాల్గొన్నారు.

దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలకు మండపాలు సిద్ధం


ముస్తాబైన గోల్డన్ యూత్ మండపం

ఘట్‌కేసర్: మున్సిపాలిటీలో గురువారం నుంచి ప్రారంభం కానున్న దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలకు నిర్వాహకులు మండపాలను సిద్ధం చేశారు. మండపాలను రంగురంగుల విద్యుత్ దీపాలు, వివిధ ఆకారాలతో అందంగా తీర్చిదిద్దారు. తొమ్మిది రోజుల పాటు అమ్మవారిని అత్యంత భక్తి శ్రద్ధలతో భక్తులు కొలువనున్నారు. గోల్డన్‌యూత్, శ్రీ భవానీ నవరాత్రి ఉత్సవ సమితి, ముత్యాల యాదవ్ మండపం నిర్వాహకులు మండపాలను సిద్ధం చేశారు.

పారిశుద్ధ్య కార్మికులకు సన్మానం



ఘట్‌కేసర్: గాంధీ జయంతి సందర్భంగా మున్సిపాలిటీలో ఉత్తమ సేవలు అందించిన పలువురు పారిశుద్ధ్య కార్మికులను మున్సిపల్ కమిషనర్ సాబేర్ అలీ ఆధ్వర్యంలో బుధవారం సన్మానించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న మున్సిపల్ చైర్ పర్సన్ పావనీజంగయ్య వైస్ చైర్మన్ మాధవరెడ్డితో కలిసి కార్మికులను శాలువా, పూలమాలతో సత్కరించారు. కౌన్సిలర్లు రమాదేవి, మల్లేశ్, వెంకట్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అమ్మ పేరుమీద మొక్క నాటండి


మొక్క నాటుతున్న చైర్ పర్సన్ పావనీజంగయ్య

ఘట్‌కేసర్: అమ్మ పేరు మీద ప్రతి ఒక్కరూ ఓ మొక్కను నాటి సంరక్షించాలని మున్సిపల్ చైర్ పర్సన్ పావనీజంగయ్య అన్నారు. బుధవారం స్వచ్ఛత హీ సేవా–2005లో భాగంగా వైస్ చైర్మన్ మాధవరెడ్డి, కమిషనర్ సాబేర్ అలీతో కలిసి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ప్రకృతిలో పచ్చదనం పెరగాలంటే విరివిగా మొక్కలు నాటాలన్నారు. హరితహారంలో పాల్గొన్ని భావితరాలకు మంచి వాతావరణాన్ని అందజేయాలన్నారు. కౌన్సిలర్లు వెంకట్‌రెడ్డి, రమాదేవి, ఆంజనేయులుగౌడ్, మల్లేశ్, నర్సింగ్‌రావు, మాజీ ఎంపీటీసీ గోపాల్‌రెడ్డి, మేనేజర్ వెంకట్‌రెడ్డి పాల్గొన్నారు.

ఆర్థిక సాయం


ఆర్థిక సాయం అందజేస్తున్న సన్ రైజ్ చారిటబుల్ సభ్యులు

ఘట్‌కేసర్: అనారోగ్యంతో రామంతాపూర్‌కు చెందిన సురేందర్‌రెడ్డి ఇటీవల మృతి చెందారు. ఇంటి పెద్ద మృతితో పెద్ద దిక్కును కోల్పోయి అతడి భార్య శిరీష, ఇద్దరు పిల్లలు రోజులు గడవక ఇబ్బందులు తలెత్తుతున్నాయి. మృతుడి భార్య విన్నపం మేరకు ఎన్ఎఫ్‌సీనగర్‌లో సన్ రైజ్ చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు ఆమెకు బుధవారం రూ. 10 వేలు సాయం అందజేశారు. ట్రస్ట్ సభ్యులు సోమయ్య, వీరారెడ్డి, శ్రీకాంత్‌రెడ్డి ఇతర సభ్యులు పాల్గొన్నారు.

అక్రమ నిర్మాణంపై ఫిర్యాదు

పోచారం: అన్నోజిగూడలోని సర్వే నెంబర్ 28లో వెలసిన అక్రమ నిర్మాణంపై తక్షణమే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ పోచారం మున్సిపల్ కమిషనర్ వీరారెడ్డికి కౌన్సిలర్ బాలగో వెంకటేశ్ గౌడ్ ఫిర్యాదు చేశారు. వెంటనే నిర్మాణ పనులను నిలిపివేయాలని ఫిర్యాదులో కోరారు. భవన నిర్మాణ నిబంధనలు పేదలకు వర్తించి, బడాబాబులకు వర్తించవా అని ప్రశ్నించారు. ఇంటి నెంబర్ కేటాయించాలని భవన యజమాని మున్సిపల్ ఆఫీస్‌లో కోరుతున్నట్లు చెప్పారు. అంతేగాక, ఒకే ప్లాటును రెండు భాగాలు చేసి వేర్వేరుగా అనుమతులు తీసుకొని, రెండు భాగాలను కలిపి ఒకే భవనంగా నిర్మిస్తున్నట్లు కమిషనర్ దృష్టికి తీసుకెళ్లారు. అధికారులు స్పందించి అక్రమ నిర్మాణంపై చర్యలు తీసుకోవాలని కోరారు.

పోగొట్టుకున్న ఫోన్లు బాధితులకు అందజేత


బాధితులకు ఫోన్లు అందజేసిన ఇన్‌స్పెక్టర్ రాజు

పోచారం: పోచారం ఐటీ కారిడార్ పోలీస్ స్టేషన్ పరిధిలో కొందరు బాధితులు మార్కెట్లు, బస్సులు, ఇతర ప్రదేశాల్లో సెల్ ఫోన్లను పోగొట్టుకున్నారు. దీంతో బాధితులు పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయడంతో, పోలీసులు స్పందించి సీఈఐఆర్ పోర్టల్‌లో వివరాలు నమోదు చేశారు. 10 మొబైల్ ఫోన్లను కనుక్కొని బాధితులకు ఇన్‌స్పెక్టర్ రాజు బుధవారం అందజేశారు.


మైసమ్మగూడలో గాంధీ విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే మల్లారెడ్డి


డబీల్‌పూర్‌లో మహాత్మా గాంధీకి నివాళులర్పిస్తున్న నేతలు


దమ్మాయిగూడలో గాంధీకి నివాళులర్పిస్తున్న నేతలు..


అత్వెల్లిలో బీజేపీ నాయకులు..


తెనుగూడెంలో గాంధీ విగ్రహాన్ని ఆవిష్కరించిన దృశ్యం


గుండ్లపోచంపల్లి గాంధీ, లాల్‌బహదూర్ శాస్త్రీ చిత్రపటాలకు నివాళులర్పిస్తున్న బీజేపీ నాయకులు

మహాత్ముడి మార్గం స్ఫూర్తిదాయకం

వాడవాడలా ఘనంగా జాతిపిత జయంతి

- గాంధీ చిత్రపటాలు, విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళి
- పలు ప్రాంతాల్లో రక్తదానం చేసిన యువత

జాతిపిత మహాత్మా గాంధీజీ జయంతి, లాల్ బహదూర్ శాస్త్రి జయంతిని మేడ్చల్ నియోజకవర్గం పరిధిలోని బుధవారం ఘనంగా నిర్వహించారు. పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లోని పలు ప్రాంతాల్లో ప్రధానంగా మహాత్మా గాంధీ విగ్రహాలు, చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా పలు ప్రాంతాల్లో ప్రతిష్టించిన జాతిపిత విగ్రహాలను ఆవిష్కరించారు.

– మేడ్చల్ జోన్ బృందం


మేడ్చల్‌లో..


నాగారం..


అవుషాపూర్‌లో చైర్‌పర్సన్ పావనీజంగయ్య


ఎదులాబాద్‌లో..


ఘనాపూర్‌లో..


అంకుషాపూర్‌లో..


కీసరలో గాంధీ విగ్రహాన్ని ఆవిష్కరించిన దృశ్యం


పోచారం ఎల్ఐజీ కాలనీలో చైర్మన్ కొండల్‌రెడ్డి


మేడ్చల్‌లో రక్తదానం...


ఉద్దమర్రిలో రక్తదాన శిబిరంలో పాల్గొన్న యువత


జవహర్‌నగర్‌లో మేయర్ శాంతి

'సీనియర్స్' సేవలు అభినందనీయం


కార్యక్రమంలో పాల్గొన్న ఎంపీ ఈటల, ఎమ్మెల్యే మల్లారెడ్డి

కీసర: దమ్మాయిగూడ, నాగారం సీనియర్ సిటిజన్ అసోషియేషన్ 9 సంవత్సరాల క్రితం 11 మందితో ప్రారంభమై ప్రస్తుతం 500 మంది సభ్యులుతో కొనసాగుతుండటం అభినందనీయమని మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్, మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి అన్నారు. బుధవారం దమ్మాయిగూడ మున్సిపాలిటీ పరిధిలోని భవానీ ఫంక్షన్ హాల్‌లో సీనియర్ సిటిజన్ వెల్ఫేర్ అసోషియేషన్ నాగారం దమ్మాయిగూడ ప్రెసిడెంట్ కృష్ణస్వామి కార్యవర్గ సభ్యుల ఆధ్వర్యంలో నిర్వహించిన అమరులైన సభ్యుల సంస్మరణ దినోత్సవ సభకు వారు ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... పితృపక్షంలో వచ్చే అమావాస్య రోజుపెద్దలకు తిల తర్పణం (పెద్దలకు బియ్యం ఇవ్వటం) అంటారు. అలాంటిది కొందరు విదేశాల్లో ఉన్న కారణంగా కనీసం ఇవ్వలేని వారు అటువంటి వారి తల్లిదండ్రులకు సమష్టిగా దాదాపు 20 మందికి అమావాస్య రోజున తిల తర్పణం ఇచ్చి వారికి గౌరవార్థం భోజన ఏర్పాట్లు చేయడం చాలా గొప్ప విషయమన్నారు. నాగారం మున్సిపల్ చైర్మన్ చంద్రారెడ్డి, కౌన్సిలర్ బిజ్జ శ్రీనివాస్, నేతలు రామక్క పేట రవీందర్‌రెడ్డి, గాలి సంపత్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

గాంధీ ఆశయ సాధనతోనే ప్రగతి



సాక్షి, సిటీబ్యూరో: జాతిపిత మహాత్మా గాంధీ జయంతిని బుధవారం మేడ్చల్–మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని ప్రజావాణి సమావేశ మందిరంలో ఘనంగా నిర్వహించారు. గాంధీ చిత్రపటానికి డీఆర్‌ఓ హరిప్రియ పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ... మహాత్మా గాంధీ ఆశయాలు, ఆయన చూపిన బాటలో నడిస్తే దేశం అన్ని రంగాల్లో ప్రగతి సాధించడం సాధ్యమన్నారు. జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి సాంబశివరావు, జిల్లా హార్టికల్చర్ ఆఫీసర్ శ్రీధర్, జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి డాక్టర్ పి. సుధాకర్, జిల్లా మైనార్టీ సంక్షేమ అధికారి, డిప్యూటీ కలెక్టర్ కె. వీణ, కలెక్టరేట్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ ఎల్.రామ్మోహన్, వివిధ విభాగాల అధికారులు, సిబ్బంది నివాళులు అర్పించారు.

డీఎస్సీలో మేడ్చల్ యువకుడి ప్రతిభ


శ్రీకాంత్

మేడ్చల్: డీఎస్సీ పరీక్షా ఫలితాల్లో మేడ్చల్‌కు చెందిన యువకుడు ప్రతిభ చాటాడు. పట్టణానికి చెందిన మన్నె శ్రీకాంత్ జిల్లా స్థాయిలో 5వ ర్యాంకు సాధించాడు. మెరుగైన ర్యాంకు సాధించిన శ్రీకాంత్‌ను పట్టణంలోని స్ఫూర్తి కళాశాల యాజమాన్యం ఘనంగా సన్మానించింది.

మూసీ నిర్వాసితుల కోసం ప్రత్యేక సెల్

సాక్షి, సిటీబ్యూరో: మూసీ బాధితుల రీషెల్టర్ సౌకర్యార్థం కలెక్టరేట్‌లోని ల్యాండ్ ప్రొటెక్షన్ సెక్షన్‌లో ప్రత్యేకంగా గ్రీవెన్స్ సెల్‌ను ఏర్పాటు చేసినట్లు మేడ్చల్–మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ గౌతమ్ ఓ ప్రకటనలో తెలిపారు. మూసీ నిర్వాసితుల సమస్యలను తెలుసుకునేందుకు కలెక్టరేట్‌లో ఏర్పాటు చేసిన ఈ సెల్‌ను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. బాధితులు నేరుగా ఈ గ్రీవెన్స్ సెల్‌లోని ఫోన్: 94924 09781లో కార్యాలయ పని దినాల్లో సంప్రదించవచ్చని కలెక్టర్ పేర్కొన్నారు.

బీజేపీ సభ్యత్వ నమోదు

ఘట్‌కేసర్: ఎదులాబాద్ వంజరి బస్తీలో ఓబీసీ మోర్చా ఆధ్వర్యంలో సభ్యత్వ నమోదు ప్రారంభించారు. ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షుడు మహేందర్‌యాదవ్, రాష్ట్ర కార్యదర్శి, జిల్లా ఇన్‌చార్జ్ ఆంజనేయులుగౌ సభ్యత్వాలను అందజేశారు. నేతలు రామోజీ, శ్రీరాములు, పెంటాజీ, రాజు, కుమార్, ఆంజనేయులు, లక్ష్మణ్, చిత్తరంజన్, వెంకట్‌రాజు, భాలకృష్ణ, కె రాజు, బి.రాజ, అనిల్, భిక్షపతి పాల్గొన్నారు.

పార్కులో మొక్కలు నాటిన చైర్మన్

కీసర: నాగారం మున్సిపాలిటీ పరిధిలోని 14వ వార్డు సూర్యనగర్‌కాలనీ పార్కులో బుధవారం స్వచ్ఛత హీ సేవా కార్యక్రమంలో భాగంగా మా కానామ్ ఏక్ పేడ్ కార్యక్రమంలో భాగంగా మున్సిపల్ చైర్మన్ కౌకుట్ల చంద్రారెడ్డి మొక్కలు నాటే కార్యక్రమంలో పాల్గొన్నారు. కౌన్సిలర్ బిజ్జ శ్రీనివాస్‌గౌడ్, మేనేజర్ కె.చంద్రశేఖర్, డిప్యూటీ ఇంజినీర్ సుదర్శనం రఘు తదితరులు పాల్గొన్నారు.



ఘనంగా బతుకమ్మ సంబురాలు


పూడూర్‌లో బతుకమ్మతో చిన్నారి

మేడ్చల్: తెలంగాణ మహిళలు అత్యంత ఇష్టంగా జరుపుకొనే బతుకమ్మ పండగ సంబరాలు మేడ్చల్‌లో బుధవారం ప్రారంభమయ్యాయి. తొమ్మిది రోజుల పాటు జరిగే బతుకమ్మ పండగ సంబరాలు మొదటి రోజైన శనివారం ఎంగిలిపూల బతుకమ్మతో ప్రారంభమయ్యాయి. గ్రామాలు, కాలనీల్లో మహిళలు పండగను జరుపుకొన్నారు. తంగేడు, గునుగు, బంతి, చామంతి, కట్ల వంటి పూలతో బతుకమ్మలను అందంగా పేర్చి అందులో గౌరమ్మను పెట్టి పూజలు చేశారు. ఇళ్ల ముందు, కూడళ్లలో గంటల తరబడి ఆట పాటలతో గడిపి చెరువులలో, కుంటలలో నిమజ్జనం చేశారు.


అంకుషాపూర్‌లో..

ఘట్‌కేసర్ పరిధిలో..

ఘట్‌కేసర్: ఘట్‌కేసర్ పురపాలక సంఘం పరిధిలో ఎంగిలి పూల బతుకమ్మ వేడుకలు బుధవారం అత్యంత భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. సహజ సిద్ధంగా లభించే గునుగు, తంగేడి, బంతి, చామంతి పూలతో బతుకమ్మలు తయారు చేశారు. కాలనీలు, కూడళ్లు, దేవాలయాల ఆవరణలో బతుకమ్మల చుట్టూ తిరుగుతూ బతుకమ్మ పాటలు పాడుతూ ఆటాడారు.

గుండ్లపోచంపల్లి మున్సిపాలిటీలో...

మేడ్చల్‌రూరల్: గుండ్లపోచంపల్లి మున్సిపాలిటీతో పాటు మండలంలోని గ్రామాల్లో బతుకమ్మ వేడుకలు బుధవారం ఘనంగా ప్రారంభమయ్యాయి. ఎంగిలిపూల బతుకమ్మతో ఆడపడుచులు వేడుకలు జరుపుకున్నారు. ఇంట్లో బతుకమ్మను పేర్చి గౌరమ్మ ను పెట్టి ప్రత్యేక పూజలు నిర్వహించారు. సాయంత్రం బతుకమ్మ వద్ద ఆటపాటలతో సందడి చేశారు. అనంతరం బతుకమ్మను గంగ ఒడికి చేర్చి మహిళలు వాయినాలు ఇచ్చిపుచ్చుకున్నారు.

జవహర్‌నగర్‌లో..

జవహర్‌నగర్: జవహర్‌నగర్ కార్పొరేషన్ పరిధిలో బుధవారం రాత్రి బతుకమ్మ వేడుకలు ఘనంగా నిర్వహించారు.


గాంధీనగర్ కాలనీలో...


మేడ్చల్‌లో బతుకమ్మ ఆడుతున్న మహిళలు


ఘట్‌కేసర్‌లో..


కొండాపూర్‌లో..


ఎదులాబాద్‌లో..

అనుమానాస్పద మృతి కాదు హత్యే..

ఉప్పల్: ఉప్పల్ పోలీస్‌స్టేషన్ పరిధిలో గత నెల 23న అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేసుకున్న కేసు మిస్టరీ వీడింది. అనుమానాస్పద మృతి కాదు హత్యగా పోలీసులు నిర్ధారించారు. ఈ సంఘటనకు సంబంధించిన వివరాలు మల్కాజ్‌గిరి ఏసిపి చక్రపాణి విలేకరులు సమావేశంలో వెల్లడిచారు. సంగారెడ్డి, నల్లంపల్లి గ్రామానికి చెందిన బ్యాగరి లాలయ్య(40) వృత్తి రీత్యా కూలీ. కూలీ పని ముగించుకున్న తరువాత మద్యం సేవించి వచ్చి ఉప్పల్ మెట్రో స్టేషన్ ఫుట్ పాత్‌పై నిద్రించేవాడు. గత నెల 23న ఉప్పల్ మెట్రో స్టేషన్ కింద బ్యాగరి లాలయ్య అపస్మారక స్థితిలో ఉన్నాడన్న సమాచారం అందుకున్న పోలీసులు బాదితున్ని చికిత్స నిమిత్తం గాంధీ అసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ 27న మృతి చెందాడు.

◆ మృతుడి సోదరి పద్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు ప్రారంభించినట్లు ఏసీపీ తెలిపారు. కాగా పోస్టు మార్టం రిపోర్టులో మాత్రం లాలయ్యది సాధారణ మృతి కాదని ఇది హత్య అని డాకర్లు తేల్చారు. దీంతో అప్రమత్తమైన ఉప్పల్ ఇన్‌స్పెక్టర్ ఎలక్షన్ రెడ్డి సీసీ ఫుటేజీల ద్వారా ఆరా తీయగా సూర్యాపేట జిల్లా కుమ్మరిగూడ ప్రాంతానికి చెందిన బెల్లి రమేష్(37) కూలితో లాలయ్య పలు మార్లు గొడ పడ్డాడని దాన్ని మనస్సులో పెట్టుకున్న రమేష్ మద్యం మత్తులో లాలయ్యను చితక బాదడంతో అపస్మారక స్థితిలో చేరుకోవడంతో అక్కడి నుంచి వెళ్లిపోయాడని పోలీసులు గుర్తించి రమేష్‌ను అదుపులోకి తీసుకుని బుధవారం రిమాండ్‌కు తరలించినట్లు తెలిపారు.